ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 09.08.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లో ఈ రోజు బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర మంత్రులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.
2. గిరిజన ఆదివాసీ బిడ్డలకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.
3. వరంగల్ జిల్లా నల్లబెల్లిలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని ఈరోజు మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు పరామర్శించారు.
4. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

---

కిషన్ రెడ్డి

హైదరాబాద్‌లో ఈరోజు బోనాల ఉత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకర్ మఠ్‌తో తన పర్యటనను ప్రారంభించిన ఆయన , అంబర్‌పేట్ మహంకాళి ఆలయం , నింబోలి అడ్డలోని శ్రీ మహంకాళి ఆలయం, సికింద్రాబాద్‌లోని శ్రీ కట్ట మైసమ్మ, శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయాలను దర్శించుకున్నారు. అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ ఆలయం, యూసుఫ్‌గూడ ఎల్.ఎన్. నగర్ మహంకాళి ఆలయం , ఖైరతాబాద్‌లోని 7

టెంపుల్స్, కార్వాన్‌లోని శ్రీ దర్బార్ మైసమ్మ ఆలయాల్లో పూజలు చేశారు. అనంతరం షేక్‌పేట్ గ్రౌండ్‌లో జరిగిన బోనాల కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

డెస్క్

కె. లక్ష్మణ్

రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ ఆలయం , కవాడిగూడ రోటరీ కాలనీ వరాల పోచమ్మ ఆలయం, గాంధీనగర్ వీఎస్టీ కట్టమైసమ్మ ఆలయం, విద్యాసాగర్ పోచమ్మ ఆలయం, బాకారం పోచమ్మ ఆలయం, హరినగర్ జెమినీ కాలనీ, రామ్‌నగర్ డివిజన్, అడిక్‌మెట్ వడ్డెర బస్తీ , కార్వాన్ అసెంబ్లీ పరిధిలోని అమ్మవారి ఆలయాలను సందర్శించారు. ఆయా ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

డెస్క్

**మంత్రులు**

హైదరాబాద్ ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఉప్పుగూడలో శ్రీ మహంకాళి అమ్మవారికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. మీరాలం మండిలోని శ్రీ మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పట్టువస్త్రాలు సమర్పించారు. గౌలిపుర మహంకాళి అమ్మవారి బోనాల వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్వాన్ లోని శ్రీ దర్బార్ మైసమ్మ ఆలయంలో వైద్య , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు. లోయర్ ట్యాంక్ బండ్ లో శ్రీ కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.

డెస్క్

పొన్నం ప్రభాకర్

హైదరాబాద్‌లో ఆషాఢ బోనాల వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు ప్రాంతాల్లో అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ , రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌలీపుర దర్వాజా మహంకాళి మాతేశ్వరి, కోట మైసమ్మ , అక్కన్న మాదన్న మహంకాళి ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకున్నారు. మిరాలంమండి శ్రీశ్రీ మహంకాళేశ్వర ఆలయంలో ప్రభుత్వం తరఫున బోనం, పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి నృత్యం చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

డెస్క్

బండి సంజయ్

హిందూ సమాజాన్ని కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు భయపడుతున్నాయని బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వం హైదరాబాద్‌లోని 3వేల 400 ఆలయాలకు కేవలం 20 కోట్ల రూపాయలు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోందని , హైడ్రా 150 పోస్టులకు వేలాది మంది రావడమే నిదర్శనమ ని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సంజయ్ అన్నారు. లాల్‌దర్వాజ సింహవాహిని బోనాల్లో కేటీఆర్‌పై సెటైర్లు వేసిన సంజయ్ , బీజేపీ అధికారంలోకి వస్తే బోనాలను ఘనంగా నిర్వహించి, భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

డెస్క్

bjp -రాంచందర్ రావు

రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఈరోజు తార్నాక , లాలాపేట, మల్కాజిగిరి ప్రాంతాల్లోని పలు ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తార్నాక నల్ల పోచమ్మ , లాలాపేట్ పోచమ్మ, మల్కాజిగిరి ఉజ్జయిని మహాంకాళి, సఫిల్‌గూడ కట్ట మైసమ్మ ఆలయాలను దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

పీటీసీ,hyd

**అడ్లూరి**

గిరిజన ఆదివాసీ బిడ్డలకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. అడవితో అనుబంధాన్ని, మూలాలను కాపాడుకుంటూనే గిరిజన సమాజం అభివృద్ధిలో అగ్రస్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గిరిజన సంక్షేమానికి 2026-27లో 18 వేల 745 కోట్ల 16 లక్షల రూపాయలు కేటాయించామని తెలిపారు. విద్య , మౌలిక వసతులు, సాగునీరు, ఉపాధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు.

డెస్క్

కేసీఆర్

వరంగల్ జిల్లా నల్లబెల్లిలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని ఈరోజు మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు పరామర్శించారు. ఆ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సుదర్శన్ రెడ్డి కుమారుడు నిదర్శన్ రెడ్డి , కుమార్తె ధర్మిష్టలకు 2 కోట్ల రూపాయల చెక్కులను , సుదర్శన్ రెడ్డి తల్లి అమృతమ్మకు 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. దివంగత నాయకుడి కుటుంబానికి అండగా ఉంటామని కేసీఆర్ భరోసా ఇచ్చారు.

పీటీసీ వరంగల్

కిషన్ రెడ్డి- సింగరేణి

కోయగూడెం OC-3, JVR OC-3 బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలని ABKMS–BMS సంఘాల నాయకులు కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కోరారు. మణుగూరు PK OC-2 డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కేలా చొరవ తీసుకున్నందుకు కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో సింగరేణి వేలంలో పాల్గొనలేకపోవడంతో కొత్త గనులు రాక , ఈ ఏడాది సుమారు 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గే పరిస్థితి ఏర్పడిందని వివరించారు.

డెస్క్

సీతక్క

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కూడలిలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉద్యమ వీరుడు కొమరం భీం విగ్రహాన్ని పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..

**బైట్: సీతక్క**

పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం

**డీజీపీ సీవీ ఆనంద్**

నక్సలిజంపై పోరాటంలో ప్రాణాలర్పించిన 28 మంది పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో డీజీపీ సీవీ ఆనంద్ స్వయంగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా డీజీపీ మాట్లాడుతూ .. అమరవీరుల త్యాగాల పునాదులపైనే రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిఢవిల్లుతున్నాయన్నారు. తన వృత్తి జీవిత ప్రారంభ దశలో నక్సలిజం తీవ్రంగా ఉన్న సమయంలో వరంగల్‌లో విధులు నిర్వహించిన విషయాన్ని డీజీపీ గుర్తుచేసుకున్నారు. అమరవీరుల కుటుంబాలకు అందాల్సిన పెన్షన్ , కారుణ్య నియామకాలు , ఇంటి స్థలాల కేటాయింపు , ఎక్స్ గ్రేషియా వంటి సమస్యలను TG-VEER పోర్టల్ ద్వారా ఒకే వేదికపై పరిష్కరించనున్న ట్లు తెలిపారు . కుటుంబ సభ్యులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులను డీజీపీ అందజేశారు. అనంతరం, నేర సమీక్షా సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ..

**బైట్: సీవీ ఆనంద్**

అనంతరం, నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన భవనాన్ని డీజీపీ పరిశీలించారు.

పీటీసీ, వరంగల్

**జగిత్యాల-అవయవదానం**

మరణానంతరం దానం చేసే అవయవాలు, అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న పలువురికి కొత్త జీవితాన్ని అందించే అవకాశం కల్పిస్తాయి. ఈ క్రమంలోనే జగిత్యాల జిల్లా

కమలాపూర్ గ్రామానికి చెందిన ఆవునూరి లావణ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందగా.. ఆమె కళ్లను దానం చేసినట్లు ఆమె సోదరుడు ఆవునూరి మల్లేష్ తెలిపారు.

బైట్: ఆవునూరి మల్లేశ్

పీటీసీ, **జగిత్యాల**

వాతావరణం

రాష్ట్రంలోని హైదరాబాద్ , జగిత్యాల, జనగామ, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, నల్గొండ, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఈరోజు ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

పీఎన్

హరీష్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు రోడ్డున పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులు కల్పించిన రిజర్వేషన్ల వల్లే మనమంతా చదువుకుని ఉన్నత స్థానాల్లో ఉన్నామన్నారు.

పీటీసీ, సిద్దిపేట

ఎమ్మెల్సీ దండేవిఠల్

ఆదివాసీల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిఠల్ చెప్పారు. ఆసిఫాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

పీటీసీ ఆసిఫాబాద్

**సోమశిల బోటింగ్**

సోమశిలలో పర్యాటకులకు బోటింగ్ సేవలను నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ  పునఃప్రారంభించారు. వేసవిలో కృష్ణనదిలో నీటి లభ్యత తక్కువగా ఉండటం వలన బోటింగ్ సేవలు నిలి  పివేశారు. ఇప్పుడు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు వస్తుండటంతో సోమశిల వద్ద నీటి నిల్వలు పెరిగాయి. దీంతో  తిరిగి బోటింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

పీటీసీ నాగర్ కర్నూల్

రాజన్న సిరిసిల్ల జిల్లా

రాజన్న సిరిసిల్ల జిల్లా నర్మాల ఎగువ మానేరు జలాశయం నీటి మట్టం పూర్తిస్థాయి సామర్థ్యం 31 అడుగులకు చేరిందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. దీంతో మత్తడి దూకుతుందని తెలిపారు. లింగన్నపేట- గంభీరావుపేట మధ్య రహదారిపై భారీ కేడ్లు ఏర్పాటుచేసి రాకపోకలను నిలిపివేశారు.

పీటీసీ, రాజన్న సిరిసిల్ల జిల్లా

ప్లాస్టిక్ నిషేధం

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం పైన ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో ఇకనుంచి వ్యాపారుల

వద్ద ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే నిబంధనల ప్రకారం జరిమాన విధిస్తామని, మున్సిపల్ సిబ్బంది స్పష్టం చేశారు. మార్కెట్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం పైన జరిపిన తనిఖీలలో వ్యాపారుల నుండి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. రేపటి నుంచి మార్కెట్లో ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ సిబ్బంది హెచ్చరించారు.

పీటీసీ వరంగల్